క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే పర్యటన

చెన్నూర్: చెన్నూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మంగళవారం పర్యటించనున్నారు. ఉదయం 9గంటలకు రామకృష్ణాపూర్ స్టేడియంలో నిర్వహించే ప్రజాపాలనలో పాల్గొంటారు. 10:30కు మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన, మధ్యాహ్నం 1గంటలకు చెన్నూర్‌లోని 1వ వార్డులో, 2గంటలకు చెన్నూర్ మండలంలోని బావురావుపేట, 3గంటలకు పొక్కూర్‌లో జరిగే ప్రజాపాలన కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

గూడెంలో భక్తుల సందడి



సత్యదేవున్ని దర్శించుకుంటున్న భక్తులు

దండేపల్లి: మండలంలోని గూడెం శ్రీ సత్యనారాయణస్వామి ఆలయంలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. ఆంగ్ల సంవత్సరం కావడంతో భక్తులు అధికసంఖ్యలో వచ్చి సత్యదేవున్ని దర్శించుకున్నారు. ఏడదంతా మంచి జరగాలని కోరుకున్నారు. పలువురు భక్తులు సామూహిక సత్యనారాయణ వ్రతాలు నోముకున్నారు.

కరువు భత్యం విడుదల చేయాలి

దండేపల్లి: ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన కరువు భత్యం(డీఏ)ను వెంటనే విడుదల చేయాలని, తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రూప్లానాయక్, ప్రకాశ్‌నాయక్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు లేనిపోని ఆశలు చూపించి కాలం వెల్లదీసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన డీఏనే విడుదల చేయాలని కోరారు.

ఆలయ తృతీయ వార్షికోత్సవం



హోమం నిర్వహిస్తున్న భక్తులు

భీమారం: మండలంలోని పోతన్‌పల్లిలోని హనుమాన్ ఆలయం తృతీయ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆలయంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు హోమంతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు.

డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న జీఎం మనోహర్

మందమర్రిరూరల్: మందమర్రి ఏరియా జీఎం ఆఫీస్‌లోని చాంబర్‌లో సోమవారం ఏరియా జీఎం మనోహర్ సింగరేణి సివిల్ కాంట్రాక్టర్, ఓనర్స్ అసోసియేషన్ నూతన సంవత్సరం (2024) డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్వోటు జీఎం రాజేశ్వరరెడ్డి, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, డీజీఎం(సివిల్) శ్రీనివాసులు, అసోసియేషన్ అధ్యక్షుడు నాగమల్లేష్, గౌరవాధ్యక్షుడు పరాంధాములు, సభ్యులు ఉన్నారు.

ఆర్థిక సాయం



సాయం అందిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

శ్రీరాంపూర్: ఆర్కే 8 డిస్పెన్సరీలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగి అశోక్ భార్య శారద వైద్యం కోసం ఆర్థిక సాయం అందించారు. క్యాన్సర్‌తో ఇబ్బంది పడుతున్న ఆమెకు చికిత్స కోసం డిస్పెన్సరీలో పనిచేస్తున్న ఉద్యోగులంతా కలిసి డిస్పెన్సరీలో సోమవారం జరిగిన కార్యక్రమంలో రూ.21,100ను ఆర్థిక సాయాన్ని జీఎం సంజీవరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.. తమ తోటి ఉద్యోగులకు ఆపద కాలంలో ఆదుకోవడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఎస్‌ఓటు జీఎం రఘుకుమార్, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, డీజీఎం(పర్సనల్), అరవింద రావు, డీజీఎం (సివిల్) ఆనంద్ కుమార్, క్వాలిటీ మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్లు వేదవ్యాస్, లోకనాథ్ రెడ్డి, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీరాంపూర్: జీఎం కార్యాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న జీఎం సంజీవరెడ్డి



కోటపల్లి: ఆశ్రమ పాఠశాలలో న్యూ ఇయర్ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు



మందమర్రిరూరల్: ఇంటి ముందు ముగ్గు వేస్తున్న యువతి



కాసిపేట: పెద్దనపల్లిలో సంబురాల్లో పాల్గొన్న ఆదివాసీ మహిళలు



చెన్నూర్‌లో కేక్ కట్ చేస్తున్న సీఐ వాసుదేవరావు, పోలీసు సిబ్బంది

న్యూ ఇయర్ జోష్..!

మంచిర్యాలఅర్బన్/జన్నారం/దండేపల్లి/జైపూర్/చెన్నూర్/కాసిపేట/వేమనపల్లి/తాండూర్/భీమారం/కోటపల్లి/శ్రీరాంపూర్/భీమిని/మందమర్రిరూరల్/బెల్లంపల్లిరూరల్/మంచిర్యాలరూరల్(హాజీపూర్)/బెల్లంపల్లి: 2023 ఏడాదికి వీడ్కోలు పలుకుతూ జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటూ 2024నూతన ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నిర్వహించిన కొత్త సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకుంటూ వేడుకలు జరుపుకున్నారు. యువకులు, చిన్నారులు కేకులు కట్ చేసి, డీజే చప్పుళ్ల మధ్య డ్యాన్స్‌లు చేస్తూ సందడిగా గడిపారు. మహిళలు ఇళ్ల లోగిళ్ల ముందు వేసిన రంగవల్లులు పలువురిని ఆకట్టుకున్నాయి. నూతన సంవత్సరంలో అన్ని రంగాల్లో అందరికీ అంతా మంచి జరగాలని కోరుతూ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెన్నూర్‌లో సీఐ వాసుదేవరావు విధులు నిర్వర్తిస్తూనే, సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీరాంపూర్ జీఎం



కార్యాలయం, ఆర్కే 8డిస్పెన్సరీ వద్ద జీఎం సంజీవరెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సంవత్సరం కంపెనీ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. ఉద్యోగులు, అధికారులకు, యూనియన్ నేతలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. మందమర్రి ఏరియా జీఎం ఆఫీస్ ఆవరణలో జీఎం మనోహర్ అధికారులు, ఆఫీస్ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. మంచిర్యాలకు చెందిన సృజన నలుగురిలో ప్రత్యేకంగా ఉండేందుకు నాలుగేళ్లుగా కొత్త సంవత్సరం రోజున కార్టూన్‌ల ముగ్గులు వేస్తూ ఆకట్టుకుంటుంది. ఈ ఏడాది డోరీమాన్, నోబితా ముగ్గులు వేసి స్వాగతం పలికింది.



జైపూర్‌లో కేక్ కట్‌చేస్తున్న యువకులు



బెల్లంపల్లిరూరల్: తాళ్లగురిజాలలో ముగ్గు వేస్తున్న మహిళ



మందమర్రిరూరల్: కేక్ కట్ చేస్తున్న జీఎం మనోహర్



జన్నారం: నృత్యం చేస్తున్న చిన్నారులు



భీమారంలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



కార్టూన్ ముగ్గులతో స్వాగతం పలుకుతున్న సృజన



విశ్వనాథస్వామి ఆలయంలో పూజలు



బెల్లంపల్లి: శాంతిఖని గనిపై కేక్ కట్ చేస్తున్న బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్



తాండూర్: ముగ్గులు వేస్తున్న మహిళలు



మంచిర్యాల జెడ్పీ హైస్కూల్ మైదానంలో...

మార్మోగిన శ్రీరామ నామం

- ఘనంగా రాములోరి అక్షింతల శోభాయాత్ర



బెల్లంపల్లిలో ప్రజలకు అక్షింతలు అందిస్తూ...

మంచిర్యాలఅర్బన్: జై శ్రీరామ్.. నినాదాలతో స్థానిక సున్నంబట్టి వాడ పురవీధులు మార్మోగాయి. శ్రీ రామా జన్మ భూమి తీర్థ క్షేత్రం కమిటీ ఆధ్వర్యంలో గడపగడపకూ అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం సున్నంబట్టి వాడ సీతారామా కాలనీ బస్తీ వాసులు అత్యంత వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. శ్రీ భక్తాంజనేయ శివపంచాయతీనా నవగ్రహ దేవాలయం వద్ద కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రి ముదుపు యాదిరెడ్డి ప్రారంభించగా, మహిళలు



మంచిర్యాలఅర్బన్: మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

కోలాటాం ఆడుతూ భక్తిగీతాలు వినిపిస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో జిల్లా సంయోజక్ విశ్వేశ్వర శర్మ, కార్యదర్శి రమేష్, ఆర్ఎస్ఎస్ కార్యదర్శి నర్సయ్య, తోట సదానందం, రాజుయాదవ్, రమేష్, సత్తన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: మున్సిపాలిటీలో సోమవారం ఇంటింటా అయోధ్య శ్రీరాముని అక్షింతల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు చేసి అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి పురప్రజలకు అక్షింతలు అందజేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత గో



కోటపల్లిలో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

రక్ష ప్రముక్ ఎసంపల్లి వెంకన్న, బెల్లంపల్లి సంయోజక్ రేవెల్లి రాజలింగు, సహ సంయోజక్ గోలి శ్రీనివాస్, శ్రేణులు శేషుకుమార్, శ్రీనివాస్, రామకృష్ణ, నగేష్, లక్ష్మీనారాయణ, ముడిమడుగుల శ్రీనివాస్, నరసింహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కోటపల్లి: మండలకేంద్రంలో అయోధ్య శ్రీరాముని అక్షింతల శోభాయాత్ర సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో శోభాయాత్ర చేపట్టారు. సర్పంచ్ రాగం రాజక్క, బీజేపీ సీనియర్ నాయకులు కొండపాక చారి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న చిత్రాలు



అడవిలో ఏర్పాటు చేసిన దుప్పి



భీమారం అడవిలో నక్క

భీమారం: మంచిర్యాల అటవీ డివిజన్ పరిధిలోని జైపూర్ –భీమారం మధ్య అటవీ ప్రాంతంలో జాతీయ రహదారికి పక్కనే ప్రయాణికులను ఆకట్టుకునేందుకు అటవీ శాఖ సిమెంట్ బోర్డుల ఏర్పాటు చేసి వాటిపై వివిధ జంతువుల చిత్రాలు ఏర్పాటు చేసింది. మంచిర్యాల –చెన్నూరు జాతీయ రహదారిలో ప్రయాణిస్తున్న వారికి చిత్రాలు కనువిందు చేస్తున్నాయి.



మెకం



అడవిపంది

కార్యకర్త ఆరోగ్యానికి ఎమ్మెల్యే భరోసా

జన్నారం: కార్యకర్త అనారోగ్యం బారినపడగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు వైద్య ఖర్చుల కోసం సీఎంఆర్ఎఫ్ ఎల్‌వోసీని అందజేసి, ఆరోగ్యానికి భరోసా ఇచ్చారు. జన్నారం మండల కేంద్రానికి చెందిన భూమయ్య అనారోగ్యం భారినపడి, ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. అయితే వైద్య ఖర్చులు రూ.లక్షల్లో అవసరం కాగా, కుటుంబీకులు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును సంప్రదించారు. వైద్య ఖర్చుల కోసం రూ.2.50లక్షల ఎల్‌వోసీని అందజేశారు. పేద ప్రజల కోసం అండగా ఉంటానని తెలిపారు.

సంక్షిప్త వార్తలు

ట్రాక్టర్ డ్రైవర్స్ అసోసియేషన్

జన్నారం: మండలంలోని దేవునిగూడ గ్రామ ట్రాక్టర్ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కందుల వెంకటేశ్, ఉపాధ్యక్షుడిగా చాట నరేశ్, ప్రధాన కార్యదర్శిగా గొర్రె మహేశ్, కోశాధికారిగా గడ్డి జగన్, ప్రధాన కార్యదర్శిగా భీమరాజు, సలహాదారులుగా నాగరాజు, బానేశ్, రాజేశ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సన్మానించారు.

గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

దండేపల్లి: మండలంలోని కోయపోచగూడ గిరిజన గ్రామంలోని గిరిజనులకు మాజీ వైస్ఎంపీపీ రాజేందర్, పెరిక సంఘం మండల అధ్యక్షుడు గడ్డం రాంచందర్, కాసిపేటకు చెందిన కల్లెం రాజన్న కలిసి సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. గిరిజన ప్రజలకు చలి నుంచి రక్షణ కల్పించడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సునీల్, వెంకటేష్, స్వామి, లచ్చుపటేల్, బాపు, నవీన్, శ్రీను, రామయ్య పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి ఆర్థిక సాయం

చెన్నూర్: పట్టణంలోని సాయి అన్నపూర్ణ వృద్ధాశ్రమానికి లయోల పాఠశాల విద్యార్థులు నూతన సంవత్సర వేడుకలు జరుపుకోకుండా జమచేసిన రూ.5101లను సోమవారం వృద్ధాశ్రమ నిర్వాహకులు పుల్లూరి సత్తెయ్యకు ఉపాధ్యాయులు అందజేశారు. అనంతరం వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కోర్ళ శ్యాంసుందర్‌రెడ్డి, పుప్పాల ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు లలిత, సోని, మానస, విద్యార్థులు పాల్గొన్నారు.